సిరిసిల్ల టౌన్: సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు న్యాలకొండ అరుణ, జిందం కళ



సిరిసిల్ల: సీఎం కేసీఆర్‌కు జ్ఞాపికను అందిస్తున్న టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, చిత్రంలో మంత్రి కేటీఆర్



సిరిసిల్ల: సీఎం కేసీఆర్‌కు నమస్కరిస్తున్న వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు



# అధినేతకు అపూర్వ స్వాగతం

- పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానించిన ముఖ్య నాయకులు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకం
- గులాబీమయమైన సిరిసిల్ల పట్టణం

జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు ప్రజలు మంగళవారం ఘనస్వాగతం పలికారు. ముఖ్య కార్యకర్తలు, నాయకులు అధినేతకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. సభా ప్రాంగణానికి సీఎం చేరుకోగానే, జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై కేటీఆర్.. అంటూ నినదించారు. ఎటూ చూసినా.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలు.. సభకు పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, ప్రజలతో సిరిసిల్ల పట్టణం గులాబీమయమైంది.

– సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్/ సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 17

సిరిసిల్ల టౌన్: సిరిసిల్ల పట్టణంలో ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన





సీఎం సభకు తరలివస్తున్న కార్యకర్త



సిరిసిల్ల టౌన్: సభా వేదికపై సీఎం కేసీఆర్‌కు జ్ఞాపిక అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు







సిరిసిల్ల టౌన్: సీఎం కేసీఆర్‌ను సన్మానిస్తున్న పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ కళ , నమస్కరిస్తున్న ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్సయ్య, ముస్తాబాద్ ఎంపీపీ శరత్‌రావు, చిత్రంలో వినోద్‌కుమార్ , సిరిసిల్లలో బీఆర్ఎస్ కార్యకర్తల బైక్ ర్యాలీ

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు
- మానకొండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్
- బీఆర్ఎస్‌లో చేరిన సిరికొండ గ్రామ బీజేపీ, కాంగ్రెస్ నేతలు
- కండువా కప్పి ఆహ్వానించిన రసమయి

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 16: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి చూసి మరోసారి ఆశీర్వదించండి.. ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు.. అని మానకొండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ కోరారు. మంగళవారం సిరికొండ గ్రామానికి చెందిన 150 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మానకొండూర్ క్యాంపు కార్యాలయంలో రసమయి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతలు ఇస్తున్న బూటకపు హామీలు ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. గత 50ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమీలేదన్నారు. అభివృద్ధిని ఓర్వలేకే ఆ పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, సర్పంచ్ నీలం లక్ష్మి, ఎంపీటీసీ గొట్టెపర్తి పరశురాం, నాయకులు నీలం అంజయ్య, మహిపాల్, రాజారాం, పోచమల్లు పాల్గొన్నారు.



సిరికొండ గ్రామ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్